
ప్రొజెక్టర్‌ను పరిశీలిస్తున్న రమణకుమార్


మేడ్చల్ కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ మను చౌదరి, జిల్లా అధికారులు

సార్‌కు ఘన నివాళి

- నివాళులర్పించిన మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి
- వికారాబాద్‌లో అదనపు కలెక్టర్ సుధీర్

మేడ్చల్/వికారాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితం అందరికీ ఆచరణీయమని, ఎంతో స్ఫూర్తిదాయకమని కలెక్టర్ మను చౌదరి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు ఝాన్సీరాణి, ఏవో రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.


జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్, టీపీఆర్ఎంఈఏ బాధ్యులు

వికారాబాద్‌లో ఘన నివాళి

తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీపీఆర్ఎంఈఏ) వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం వికారాబాద్ మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీఆర్ఎంఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల నందకుమార్, తెలంగాణ జేఏసీ ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్ వికాస్ శ్రీనివాస్, అధ్యాపకులు మహేందర్, బస్వరాజ్ తదితరులు హాజరై జయశంకర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ చేసిన పోరాటాలు, ఉద్యమాలను వారు గుర్తు చేసుకున్నారు.

ఉన్నాయా.. లేవా?

దొడ్డుబియ్యం నిల్వలపై అధికారుల ఆరా

గోదాములు, రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యాన్ని వేలం వేసేందుకు రంగం సిద్ధమవుతోంది. మార్చి నెల వరకు దొడ్డు బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వలు అక్కడే ఉండిపోయాయి. ప్రభుత్వ నిర్ణయం మేరకు పౌర సరఫరాలు, రెవెన్యూ శాఖల అధికారులు దొడ్డు బియ్యంపై దృష్టి సారించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టనున్నారు. కాగా, జిల్లా వ్యాప్తంగా 588 రేషన్ దుకాణాలు ఉండగా, వాటిలో 9,887 క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నట్లు సమాచారం.

- గోదాములు, రేషన్ దుకాణాల్లో తనిఖీలు
- పలుచోట్ల బ్లాక్‌మార్కెట్‌కు తరలించినట్లు సమాచారం
- త్వరలో వేలం వేసేందుకు ప్రభుత్వ నిర్ణయం
- జిల్లాలో రేషన్ దుకాణాలు 588
- 9,887 క్వింటాళ్ల దొడ్డు బియ్యం మిగులు




రేషన్ దుకాణంలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం బస్తాలు

వికారాబాద్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నాలుగు నెలల విరామం తర్వాత రేషన్ దుకాణాల్లోని దొడ్డు బియ్యాన్ని వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో గోదాములు, రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం నిల్వలను పరిశీలించనున్నారు. మార్చి నెల వరకు లబ్ధిదారులకు దొడ్డుబియ్యం పంపిణీ చేయగా రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వలను అలాగే ఉంచి.. అధికారులు లబ్ధిదారులకు సన్నబియ్యం సరఫరా చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు దుకాణాల్లో నుంచి దొడ్డుబియ్యం తరలించ వద్దంటూ పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు రావడంతో రేషన్ డీలర్లు వాటిని అలాగే ఉంచేశారు. ఒక్కచోటనే నాలుగు నెలలుగా నిల్వ ఉండడంతో పలు రేషన్ దుకాణాల్లో బియ్యానికి పురుగులు పట్టాయి. దొడ్డు బియ్యం పక్కన సన్న బియ్యం బస్తాలు వేయడంతో వాటికి కూడా పురుగులు పడుతున్నట్లు డీలర్లు వాపోతున్నారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఆ బియ్యాన్ని వేలం వేసేందుకు సిద్ధమవుతుండడంతో అధికారులు దొడ్డు బియ్యం నిల్వలపై ఆరా తీస్తున్నారు.

నిల్వలు ఏ మేరకు..?

జిల్లాలో స్టేజ్-1, స్టేజ్-2 గోదాముల్లో ఎంత మేర దొడ్డు బియ్యం నిల్వలు

కొన్నిచోట్ల పక్కదారి?

రేషన్ దుకాణాల్లో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వలను తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఆ బస్తాలను కదపొద్దని పౌర సరఫరాలు, రెవెన్యూ శాఖల అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చినా కొందరు డీలర్లు వాటిని పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. నెలలు గడిచిపోతున్నా దొడ్డు బియ్యం ప్రస్తావన తీసుకురాకపోవడంతో డీలర్లు కొందరు రహస్యంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు ప్రచారమవుతోంది. రేషన్ దుకాణాల్లో ఒక వైపు దొడ్డు బియ్యం నిల్వలు ఉండగా, సన్నబియ్యం నిల్వలు మరోవైపు వేయించారు. జూన్ నెలలో ఒకేసారి మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేయడంతో రెండు నెలలు రేషన్ పంపిణీ నిలిచిపోయింది. దొడ్డు బియ్యం నిల్వలకు పట్టిన పురుగులు సన్నబియ్యానికి కూడా పడుతున్నట్లు పలువురు డీలర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన తర్వాతనే వేలం వేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం నిల్వలను పరిశీలిస్తేనే వాస్తవంగా ఏ మేర నిల్వలు ఉన్నాయనేది తెలియనుంది.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

- గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి రమణకుమార్

తాండూరు, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలంగాణ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి రమణకుమార్ ఆదేశించారు. బుధవారం తాండూరు పట్టణ సమీపంలోని ఖాంజాపూర్‌లోని గురుకుల పాఠశాల, కళాశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ ఎంత వరకు పూర్తయిందని ప్రశ్నించారు. అనంతరం ఆన్‌లైన్ క్లాస్‌లు, సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని డిప్యూటీ వార్డెన్‌కు ఆయన ఆదేశించారు. అంతకు ముందు ఆయన ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు లెక్కలను బోధించారు. ఆయన వెంట తాండూరు మండల ఎంఈఓ వెంకటయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, ఉపాధ్యాయులు సరిత, లక్ష్మి ఉన్నారు.

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

శామీర్‌పేట, ఆగస్టు 6, (ఆంధ్రజ్యోతి): శామీర్‌పేటలోని ప్రభుత్వ ఐటీఐలో చేరేందుకు అర్హత గల అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లలిత తెలిపారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అడ్మిషన్లకు 6న నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు ఐటీఐలో ప్రవేశం పొందడానికి అర్హులన్నారు. 2025 సెషన్ కోసం దరఖాస్తులను గతంలో సమర్పించి ధ్రువీకరించబడిన, ధ్రువీకరించబడని అభ్యర్థులు ప్రత్యక్షంగా వాక్‌ఇన్ ద్వారా అడ్మిషన్ పొందవచ్చన్నారు.

నాలాలు మాయం

- గతంలోనూ ఇదే ప్రయత్నం చేయగా అడ్డుకున్న స్థానికులు
- నాడు యథావిధిగా పునరుద్ధరించిన అధికారులు
- నేడు మళ్లీ ఇష్టారాజ్యంగా నాలాలు కబ్జా
- అంకుశాపూర్‌లో రియల్ వ్యాపారుల ఇష్టారాజ్యం
- పట్టించుకోని సంబంధిత అధికారులు

పూడ్చి ప్రహరీ, ప్లాట్లు, సీసీరోడ్ల నిర్మాణం


నాలాకు అడ్డంగా నిర్మించిన ప్రహరీ

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అంకుశాపూర్‌లో నాలాలను మాయం చేస్తున్నారు. ప్రభుత్వం నాలాలను, చెరువులను అభివృద్ధి చేస్తే రియల్ వ్యాపారులు యథేచ్ఛగా వాటిని కబ్జా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అంకుశాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 258, 259, 160, 261, 271, 263, 264, 265, 266, 267, 268, 269, 272, 276, 277 పార్టులలోని 38 ఎకరాల విస్తీర్ణంలో ఓ రియల్ వ్యాపార సంస్థ 2020లో వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారికి ఆనుకొని ఓ వెంచర్‌ను చేశారు. అందులోని రెండు నాలాలను కబ్జా చేసి రోడ్లు, ప్లాట్లు నిర్మాణం చేపట్టారు. ఎగువ భాగం నుంచి వర్షపు నీరు ఈ నాలాల ద్వారా వచ్చి అంకుశాపూర్‌లోని లోతుకుంట, అవుశాపూర్‌లోని

మిగతా 8వ పేజీలో...

నాలాలను రక్షించాలి



ప్రభుత్వం చెరువులను, నాలాలను అభివృద్ధి చేసింది. వ్యాపారం కోసం రియల్ వ్యాపారులు నాలాలను మళ్లీ ధ్వంసం చేశారు. దీంతో ఎగువ నుంచి దిగువకు నీరు రావడం లేదు. పర్యవసానంగా అవుశాపూర్‌లోని రాంచెరువు, అంకుశాపూర్‌లోని లోతుకుంట చెరువులు ఎండిపోయే ప్రమాదం నెలకొంది. నాలాలను కాపాడి యథావిధిగా పునరుద్ధరించాలి.

-కొట్టి శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు, అవుశాపూర్



75 శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలు

- జిల్లా పశువైద్యాధికారి సదానందం

వికారాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): పాడి రైతులు తమ భూముల్లో పశుగ్రాసం సాగు చేసుకునేందుకు 75 శాతం సబ్సిడీపై మేలుజాతి హైబ్రీడ్ గడ్డి విత్తనాలు అందించనున్నట్లు జిల్లా పశువైద్యాధికారి సదానందం తెలిపారు. పశుసంవర్థక శాఖ ద్వారా జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5 కేజీల మినీకిట్స్ ధర రూ.500 కాగా, సబ్సిడీ రూ.375 పోను రైతులకు కేవలం రూ.125 రైతులకు అందించనున్నారు. ఈ విత్తనాలతో కొద్దిపాటి భూమిలోనే సంవత్సరం పొడవునా గడ్డి అందుబాటులో ఉంటుందన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

గురుకులాల్లో మెరుగైన వసతులు

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) జిల్లాలోని అన్నివసతి గృహాలు, రెసిడెన్షియల్ గురుకులాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకునే అవకాశం కల్పించామని కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఎస్సీ, బీసీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ వసతి గృహంలో చేసిన మరమ్మతులకు సంబంధించిన ముందు, ఫొటోలను పంపించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, వాటిపై స్క్రూటినీ చేసి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పిల్లలు తల్లిదండ్రులను వదిలి చదువుకోడానికి హాస్టళ్లకు వచ్చారని, అలాంటి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో పాటు పోషకాహారాన్ని అందించాలన్నారు. కేజీబీవీలు హాస్టళ్లలో విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిపై వార్డెన్లు బాధ్యత వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహాల్లో తల్లిదండ్రులను తప్ప ఇతరులను అనుమతించరాదన్నారు.

పౌష్టికాహారం అందించాలి: మేడ్చల్ కలెక్టర్

మూడుచింతలపల్లి: రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి ఉపాధ్యాయులను ఆదేశించారు. మూడుచింతలపల్లి, జగ్గంగూడలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో కాసేపు మాట్లాడి గణితం నేర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టంతో కాకుండ ఇష్టపడి చదువాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణ, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. దెబ్బతిన్న పంటలు


యాభాజీగూడలో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

పరిగి/ధారూరు, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): పరిగి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. యాభాజీగూడ, తొండపల్లి, చిట్యాల్ గ్రామాల పరిధిలో భారీ వర్షం కురిసింది. భారీ వరదకు పంటలు నీట మునిగాయి. ఒక్క యాభాజీగూడ గ్రామంలో 150 ఎకరాల్లో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. చిట్యాల్, తొండపల్లి గ్రామాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం జరిగింది. తొండపల్లి నుంచి యాభాజీగూడ గ్రామానికి వెళ్లే రోడ్డుపై కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది. ఈ మేరకు బుధవారం పరిగి ఏడీఏ లక్ష్మీకుమారి బృందం దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.

ధారూరులో మురిపించిన వర్షం

ధారూరు పరిసర ప్రాంతాలలో బుధవారం రాత్రి కురిసిన వర్షం మురిపించింది. వాన కోసం ఎదురు చూస్తున్న పంటలకు జీవం పోసినట్లయింది. ఆకాశంలో నల్లని మేఘాలు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో ఒక్కసారిగా కుండపోతగా వర్షం కురిసింది. ఈ వర్షంతో వర్షంతో పత్తి, కంది, మొక్కజొన్న, పెసర పంటలకు ప్రయోజనం చేకూరనుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.


ధారూరు: ధారూరులో కురుస్తున్న వర్షం


అప్పట్లో వాడిన చేనేత మగ్గం

తెగిన ఆదారం

నేడు జాతీయ చేనేత దినోత్సవం

- దయనీయ స్థితిలో చేనేత పరిశ్రమ
- కనిపించని నేతన్నలు..
- వినిపించని మగ్గం చప్పుళ్లు
- ఉపాధి లేక రోడ్డున పడ్డ కుటుంబాలు

7

నాడు కళకళలాడిన చేనేత కుటుంబాలు, నేడు దయనీయ స్థితికి చేరుకున్నాయి. గతంలో పలువురికి ఉపాధి కల్పించిన నేతన్నలు ప్రస్తుతం ఉపాధి కూలీలుగా మారారు. చేనేత కళాకారులు, మగ్గాల చప్పుళ్లతో కళకళలాడిన ప్రాంతాలను నేడు నిశ్శబ్దం ఆవరించింది. ఒకప్పుడు తాండూరు నియోజకవర్గ పరిధిలోని యాలాల, గోవిందరావుపేట్, ముద్దాయిపేట్, షైల్వారంలో చేనేత మగ్గాలు అధిక సంఖ్యలో ఉండేవి. నేడు అవి మూలనపడ్డాయి. చేనేత సహకార సంఘాలు కునారిల్లుతున్నాయి. వెరసి చేనేతల బతుకులు రోడ్డుపాలయ్యాయి. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

-తాండూరు, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి)

మృతుడి ఆచూకీకి విస్తృత ప్రచారం

- సామాజిక మాధ్యమాల్లో వైరల్
- సిలిండర్ పేలుడు ఘటనలో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

7

యువకుడిపై కత్తులతో దాడి

- బషీరాబాద్-తాండూరు రోడ్డులో ఘటన
- అనుమానితులపై ఫిర్యాదు.. కేసు నమోదు

7

నేషనల్ ఎడ్యుకేషన్ సెమినార్‌కు వెంకటరత్నం



వికారాబాద్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలోని మహాజాతి సదన్‌లో ఆగస్టు 8 నుంచి 11 వరకు ఎస్‌టీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే నేషనల్ ఎడ్యుకేషన్ సెమినార్‌కు జిల్లా టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు సీహెచ్ వెంకటరత్నం హాజరవుతున్నారు. 'దేశంలో విద్యా వ్యవస్థలో మార్పులు ఉపాధ్యాయుల పాత్ర' అనే అంశంపై చర్చ జరగనున్న ఈ సెమినార్‌లో విద్యావేత్తలు, మేధావులు, జాతీయవాద ఉపాధ్యాయులు పాల్గొనున్నారు.

ఎర్రమట్టి తవ్వకాలను ఆపాలి



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

యాలాల, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఎర్రమట్టి అక్రమ తవ్వకాలను ఆపాలని సీపీఎం, బీఆర్‌ఎస్,కేవీపీఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం కార్యాలయం వద్ద కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీపీఎం మండల కార్యదర్శి బుగ్గప్ప మాట్లాడుతూ.. దౌలాపూర్‌లో ఎర్రమట్టి తవ్వకాలు జరుపుతున్నారన్నారు. పదవీ విరమణ పొందిన గత తహసీల్దార్ అంజయ్య మూడు నెలల క్రితం ఇచ్చిన పర్మిషన్లతోనే తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేద్దాం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం

షాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసి, స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి కెఎస్.రత్నం అన్నారు. సర్దార్‌నగర్‌లో బుధవారం 213 పోలింగ్ బూత్ కమిటీ ఎన్నుకున్నారు. బూత్ కమిటీ కేవలం కమిటీనే కాదని, అది పార్టీకి పునాది అన్నారు. కమిటీలో ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా చూడాలన్నారు. ఎన్నికల్లో విజయంలో బూత్ కమిటీలే కీలకమన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మహేందర్, మండల ప్రధానకార్యదర్శి హరీశ్, కోశాధికారి నారాయణ, బీజేవైఎం మండలాధ్యక్షుడు మహేశ్, విష్ణు, రాజు, నరేష్, నవీన్, శేఖర్, శివకృష్ణ, కృష్ణ, చిన్నయ్య, యాదయ్య, సందీప్, పవన్, చందు, వెంకటేశ్, శివ, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల డెలివరీలో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు6(ఆంధ్రజ్యోతి):యూనివర్సిటీ సర్టిఫికెట్ల డెలివరీలో పోస్టల్ శాఖ నిర్లక్ష్యంపై బాధితుడికి రూ.50వేల పరిహారం చెల్లించాలని బుధవారం రంగారెడ్డి జిల్లా వినియోగదారుల ప్రెసిడెంట్ సీహెచ్ లతాకుమారి, సభ్యులు తీర్పునిచ్చారు. షాద్‌నగర్‌కు చెందిన సీహెచ్.రవీందర్ ఉస్మానియా యూనివర్సిటీలో లా డిగ్రీ చేశాడు. వర్సిటీ అధికారులు సర్టిఫికెట్లను స్పీడ్‌పోస్టులో పంపారు. పార్శిల్ వేరే అడ్రస్‌లో డెలివరీ చేశారు. దీంతో రవీందర్ వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించాడు.

త్వరలో బాలికల హాస్టల్ తరలింపు



తనిఖీ నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ టౌన్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) మేడ్చల్ ఎస్సీ బాలికల హాస్టల్‌ను మండల పరిషత్ భవనాల్లోకి తరలించే పనులను మేడ్చల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా బుధవారం పర్యవేక్షించారు. మొదట బాలికల హాస్టల్‌లో తనిఖీ నిర్వహించి అక్కడ హాస్టల్ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మండల, జిల్లా పరిషత్ భవనాలను పరిశీలించారు. రెండు భవనాల్లో ఉన్న వసతులపై చర్చించారు. హాస్టల్ నిర్వహణ కోసం చేపట్టే ఏర్పాట్లపై తెలుసుకున్నారు. ప్రస్తుత హాస్టల్ పాతది కావటంతో తరలించేందుకు ఆదేశించారు. మండల, జిల్లా పరిషత్ భవనాల్లో ఏదో ఒక దానిలోకి త్వరలో హాస్టల్‌ను తరలించాలని సంబంధిత అధికారులను సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కాంతమ్మ, వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకే ఈటలపై కుట్రలు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని మాజీ ఎంపీ సీతారాంనాయక్ ఆరోపించారు. అవుశాపూర్‌లో మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి నివాసంలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తప్పులను ఎత్తిచూపుతున్నందుకే కాంగ్రెస్ నాయకులు ఈటలపై బురదజల్లుతున్నారన్నారు. మేడిగడ్డ బ్యారేజి కోసం గతంలో వేసిన మంత్రివర్గ ఉపసంఘంలో నాటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు సభ్యులని గుర్తుచేశారు. ప్రాజెక్టుపై బీఆర్ఎస్ అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డి నిరుపించుకోలేక ఆ నెపాన్ని ఈటలపై నెడుతున్నారని అన్నారు. కేసీఆర్‌కు సొంతకొడుకు కేటీఆర్ అయితే దత్తపుత్రుడు మాత్రం రేవంత్‌రెడ్డే అన్నారు. గతంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబ అవినీతిని వెలికితీయడం తమ లక్ష్యం అన్నారని, ఇప్పుడు మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎంకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ కుటుంబంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అది వదిలి ఎంపీ ఈటల రాజేందర్‌ను టార్గెట్ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మత్స్యేందర్‌రెడ్డి, విక్రంరెడ్డి పాల్గొన్నారు.

ధర్మారెడ్డి ప్యానెల్‌ను గెలిపించాలి



ధర్మారెడ్డి ప్యానెల్‌ను గెలిపించాలని కోరుతున్న సురేష్ పోద్దార్

వికారాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగుల కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ(మణికొండ జాగీరు) ఎన్నికల్లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధర్మారెడ్డి ప్యానెల్‌ను గెలిపించాలని రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేష్ పోద్దార్ కోరారు. ఈ నెల 10న జరిగే సొసైటీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం వికారాబాద్‌లో సొసైటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ధర్మారెడ్డి ప్యానెల్ సురేష్ పోద్దార్.. బి.సత్యనారాయణ(రిటైర్డ్ అదనపు రిజిస్ట్రార్), విశ్వనాథం(రిటైర్డ్ ఏసీటీవో), వేమారెడ్డి(రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్)లను పరిచయం చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి




చేవెళ్లలోని పాఠశాలలో సభ్యత్వం అందజేస్తున్న సంఘం నాయకులు

చేవెళ్ల, ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయుఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కె.హన్మంతరావు అన్నారు. బుధవారం చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. టీచర్లకు కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. పీఆర్సీ కాలపరిమితి తీరిందని కాబట్టి వెంటనే నూతన పీఆర్సీని అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు, గౌరవాధ్యక్షుడు సురధీర్, కృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, మోర లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

● లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ మహేంద్రకుమార్‌రెడ్డి



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న మహేంద్రకుమార్‌రెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి):గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుంచే పుస్తకపఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. యాదగిరిగుట్ట జడ్పీహెచ్ఎస్‌లో లయన్స్‌క్లబ్ సభ్యుడు బిక్షపతి ఆధ్వర్యంలో 1.5లక్షలతో గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. క్లబ్ సభ్యులతో కలిసి గ్రంథాలయాన్ని మహేంద్రకుమార్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యాభ్యున్నతికి లయన్స్‌క్లబ్ అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్లు జనార్ధన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, జోన్‌చైర్మన్ లింగయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, రాము, కార్యదర్శులు గంప శ్రీను, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, రామకృష్ణ, నర్సింహ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపునకే వాహన తనిఖీలు



ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): నేరాలను అదుపు చేయడానికే వాహన తనిఖీలు చేపడుతున్నామని మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి అన్నారు. పోచారం ఐటీ కారిడార్ సీఐ రాజువర్మ, పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం వెంకటాపూర్‌లో తనిఖీ చేపట్టారు.



విద్యార్థులతో జస్టిస్ షమీమ్ అక్తర్, రవిప్రసాద్ తదితరులు

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): విద్య, ఆరోగ్యం, సంస్కృతి పరిరక్షణ రంగాల్లో వైఆర్‌పీ ఫౌండేషన్ తన సేవలందిస్తోందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిశాల రవిప్రసాద్ అన్నారు. బుధవారం మాధాపూర్‌లోని వైష్ణవీ గ్రూప్ కార్పొరేట్ ఆఫీస్‌లో 40మంది విద్యార్థులకు రూ.9 లక్షల స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రవిప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ, ఇతర ప్రాంతాల్లో చదువుతూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, హైస్కూల్, ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇప్పటి వరకు 350మందికిపైగా విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ అందజేశామన్నారు. సమాజాన్ని మార్చే శక్తివంతమైన సాధనం విద్యేనన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా సహాయం పొందిన విద్యార్థులు మంచి స్థానంలో ఉండాలని కోరుతున్నామని, ఇదే స్ఫూర్తితో వారు భవిష్యత్తులో సమాజానికి సాయపడాలని ఆశిస్తున్నామన్నారు. ఎప్పటి లాగే ఈసారీ పర్యావరణహిత వినాయక విగ్రహాలను పంపిణీకి నిర్ణయించామన్నారు. ఆలయాల పునరుద్ధరణ, ఉద్యోగార్థులకు ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామమన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ ఎం.జగదీశ్వర్, ఎలిశాల హేమచంద్ర, కృష్ణారెడ్డి, ఎం.దయాకర్, శేషగిరిరావు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయి



విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పాల్మాకుల కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన తహసీల్దార్ రవీందర్‌దత్‌తో కలిసి తనిఖీ చేశారు. బోధన, నీరు, ఆహారం, సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో బాలికలు వెనకబడి ఉండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఉన్నత స్థాయి చేరుకోవాలంటే కష్టపడి చదవాలని సూచించారు. ఎంతో మంది ఉన్నత చదువులు చదివినా అవకాశాలు రాక చిన్న ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. చదువుతో పాటు ప్రతీ అంశంలో నైపుణ్యం అవసరమని చెప్పారు. ఎస్వో, ఏఎన్ఎం, గ్రాఫ్ట్ కంప్యూటర్ ఆపరేటర్ లేరని విద్యార్థినులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన వారం రోజుల్లో వారిని నియమిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్స్‌పాల్, టీచర్లు పాల్గొన్నారు.

యార్డులో మద్యం తాగే వారిపై చర్యలు తీసుకోవాలి

- కార్యదర్శికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ల సూచన

శంకర్‌పల్లి ఆగస్టు6(ఆంధ్రజ్యోతి):శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం మందుబాబులకు అడ్డాగా మారినా సిబ్బంది పట్టించుకోకపోవడం ఏమిటని డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, సర్తాజ్ కార్యదర్శి ఐశ్వర్యలక్ష్మిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం బుధవారం చైర్‌పర్సన్ గోవిందమ్మగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మార్కెట్ కమిటీలో నెలకొన్న సమస్యలపై డైరెక్టర్లు కార్యదర్శిని నిలదీశారు. కొందరు స్థానికులే ఆవరణలో మద్యం తాగుతూ అధ్వానంగా మారుస్తున్నారని, అడ్డుకుంటే సిబ్బందినే గదమాయిస్తున్నారని, సీసీ కెమెరాలను సైతం ధ్వంసం చేశారని కార్యదర్శి తెలిపారు. అలాంటి వారిని ఫొటోలు, వీడియోలు తీసి పోలీసులు ఫిర్యాదు చేయాలని డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, శ్రీహరి సూచించారు. బీట్ల సమయంలో మీరు కార్యాలయానికి ఎందుకు రావడం లేదని కార్యదర్శిపై మండిపడ్డారు. వ్యాపారులు, హమాలీలు ముట్టి ఎక్కువ తీస్తున్నారనే రైతులు శంకర్‌పల్లి మార్కెట్‌కు కూరగాయలు, ఉల్లిగడ్డలు ఎక్కువగా తేవడం లేదని, అధికారి పర్యవేక్షణ ఉంటే మార్కెట్ కమిటీ బాగుపడేదని డైరెక్టర్లు అన్నారు. సమావేశాలకు వ్యవసాయ అధికారి తప్పక రావాలని, రాకుంటే యార్డు ఆవరణ నుంచి వ్యవసాయ కార్యాలయాన్ని ఖాళీ చేయించాలని డైరెక్టర్లు ధ్వజమెత్తారు. మార్కెట్ ఆవరణ నుంచి చెత్త తీస్కపోకుంటే మునిసిపాలిటీకి పన్ను కట్టొద్దని డైరెక్టర్లు కార్యదర్శికి సూచించారు. చెత్తను తీసుకువెళ్లేలా మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని కార్యదర్శి చెప్పారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

శామీర్‌పేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మండల అధికారులను ఆదేశించారు. బుధవారం శామీర్‌పేట రెవెన్యూ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. గత నెలలో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రైతులు, ప్రజలు ఇచ్చిన దరఖాస్తుల్లో ఎన్ని పరిష్కరించారని తహసీల్దార్ యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్‌లో, మ్యాన్యువల్‌గా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగంగా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దరఖాస్తుల పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఉంటే వాటిని క్లియర్ చేసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు.

బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాజీనామా



ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్‌కు చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంభిపూర్ రాజుకు పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖ పంపించారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు చామకూర భద్రారెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. సీఎంఆర్ ట్రస్టు నుంచి గ్రామంలో సీసీ రోడ్లు, రజక సంఘం భవనం నిర్మాణం పూర్తి చేశామన్నారు. గ్రామంలో అన్ని క్రీడలకు సంబంధించిన క్రీడాకారులకు చేయూత ఇచ్చినట్లు గుర్తు చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడాకారులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు

రెజ్లింగ్‌లో సత్తాచాటిన గురుకుల క్రీడాకారులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలంగాణ సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత అన్నారు. అంకుశాపూర్‌లోని సంక్షేమ ఆర్మీ డిగ్రీ కళాశాల క్రీడాకారులు రెజ్లింగ్‌లో సత్తాచాటారు. ఈ నెల 2, 3 తేదీల్లో హైదరాబాద్ చంద్రాయణగుట్టలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జె.హిందూజా,ఎం.ద్రాక్షావలి బంగారు పతకాలు, డి.కీర్తి, సీహెచ్.హేమ రజత పతకాలు, బి.అక్షయ, ఎస్.నవ్య కాంస్య పతకాలు సాధించారు. బుధవారం క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా నీలకంఠ స్వామి కల్యాణం

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కొర్రెములలోని మహంకాళి సమేత బ్రహ్మసూత్ర నీలకంఠస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం మహంకాళి, నీలకంఠస్వామి కల్యాణాన్ని జరిపించారు. శివ పార్వతుల మంగళస్నానాల అనంతరం స్వామివారిని, అమ్మవారిని కల్యాణమండపంపై ఉంచి కల్యాణోత్సవాన్ని జరిపించారు. ఈ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఓరుగంటి కవితవెంకటేష్‌గౌడ్, కందుల రాజుశైలజ, బొడ్డు వినోదనాగార్జున్ దంపతులు, వంగూరి శివశంకర్, కొత్త రవిగౌడ్, దుర్గరాజుగౌడ్, మాటూరి రవి, ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నీలకంఠస్వామి కల్యాణాన్ని జరిపిస్తున్న పండితులు

తెగిన ఆదారం..

చేనేతల జీవితాలు ఆగం!

- మూలనపడిన నేత వృత్తి
- పవర్‌లూమ్, రెడీమేడ్‌ల రాకతో ఆదరణ కరువు
- ఉపాధి కోసం కుటుంబాల వలస
- ప్రభుత్వ ప్రోత్సాహం కరువు

నేడు జాతీయ చేనేత దినోత్సవం



మూలనపడ్డ చరక

తాండూరు, ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): ఒక్కో పోగుతో వస్త్రాలను నేసిన చేనేత కార్మికులకు ఇప్పుడు ఆ వృత్తిలో ఉపాధి కరువైంది. నేత పరిశ్రమ గ్రామాల్లో మూతపడింది. పవర్‌లూమ్‌ల రాక, ఫ్యాక్టరీల ఉత్పత్తులతో ప్రస్తుతం చేనేత పరిశ్రమ కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది. చేనేత కార్మికులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది. చేనేతలు, వృత్తిదారులతో కళకలాడిన గ్రామాల్లో నేడు మగ్గం కన్పించడం లేదు. చాలా నేత కుటుంబాలు వలసపోయాయి. గతంలో సమాజంలో ఎంతో మందికి అవసరమైన వస్త్రాలను నేత కార్మికులు రాత్రింబవళ్లు తయారు చేసేవారు. ఆర్డర్లపై చీరలు నేసేవారు. ఇదంతా 20ఏళ్ల కిందటి పరిస్థితులు. పవర్‌లూమ్‌ల రాకతో హ్యాండ్‌లూమ్‌కు ఆదరణ తగ్గింది. రెడీమేడ్ దుస్తుల వినియోగం పెరిగి చేనేతలకు పనిదొరకడం లేదు. చేనేతలంటే మగ్గం మీద నేత నేయడం, చీరలు, ఇతర వస్త్రాలు తయారు చేయడం.

గతంలో కళకళ.. నేడు వెలవెల

తాండూరు ప్రాంత యాలాల, గోవిందరావుపేట్, ముద్దాయిపేట్, ఖైల్వారంలలో చేనేత మగ్గాలుండేవి. 200 కుటుంబాలు నేత పనిపై ఆధారపడేవారు. నారాయణపేట, కోస్గిల నుంచి నూలు తెచ్చి ఇక్కడ చీరలు, వస్త్రాలు నేసేవారు. యాలాలలో చేనేత సొసైటీ ఇప్పటికీ కొనసాగుతోంది. అర్హులైన కొందరికి నేత కార్మిక పింఛన్ వస్తోంది. నూలు ధర పెరగడం, గిట్టుబాటు ధర లేక, యంత్రాల రాకతో చేనేతలకు ఆదరణతగ్గింది. చేనేతలు ఇతర పనులు చేసుకుంటున్నారు. 45ఏళ్ల వరకు వయసున్న వారిలో చాలా తక్కువ మందే చేనేత వృత్తిలోకి రాగా వారికి సైతం ఉపాధి లభించక వేరే పనుల్లో ఉన్నారు. ఇక కొత్త తరంలో ఎవరూ నేత వృత్తిలోకి రావడం లేదు. తాండూరు, యాలాలలో చేనేతలకు వస్తువులు గానీ, అవసరమైన సామగ్రి గానీ దొరకదని, హైదరాబాద్‌కు పోయి తెచ్చుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పని అని కార్మికులు వాపోతున్నారు. గతంలో ఈ ప్రాంతంలో వంద వరకు ఉన్న చేనేత కుటుంబాల్లో ప్రస్తుతం యాలాలలో 35 పద్మశాలి కుటుంబాలు న్నాయి. చాలా మంది కార్మికులు నగర, పట్టణ ప్రాంతాలకు వలసపోయారు. ఇదిలా ఉంటే పదేళ్లుగా చేనేత సొసైటీలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. యాలాల చేనేత సహకార సంఘం నామామాత్రంగా కొనసాగుతోంది. ఈ సంఘంలో 27మంది సభ్యులున్నారు. 25ఏళ్లుగా ప్రభుత్వం నుంచి ఈ సంఘానికి ఎలాంటి సహకారం లేదు.

కార్మికులను ప్రభుత్వం ప్రోత్సహించాలి



చేనేత కార్మికులకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం. ఏ ప్రభుత్వాలు చేనేత సంఘాలను పట్టించుకోవడం లేదు. కార్మికులు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లారు. మా యాలాలలో 150 నేత కుటుంబాలుండేవి. వారిలో చాలా మంది ఊరి విడిచి వెళ్లిపోయారు. మా ఇంట్లో అమ్మ, నాన్న మగ్గం నేసేవారు. నాకు కూడా నేయడమొచ్చు. వృత్తి కార్మికులు పని లభించక ఇబ్బంది పడుతున్నారు.

- రమేశ్, ఆర్టీసీ కండక్టర్, పద్మశాలి, యాలాల

సొసైటీలకు ప్రత్యేక నిధులివ్వాలి



25ఏళ్లుగా చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి సహకారం అందడం లేదు. పనిముట్లు లేవు. పాత పనిముట్లు పనికి రావడం లేదు. కొత్త మగ్గాలను కొనాలంటే ఆర్థిక పరిస్థితి లేదు. చేనేత కార్మికులకు సొసైటీల ద్వారా ప్రభుత్వం ఆధునిక పనిముట్లు అందించాలి. మార్కెటింగ్ కల్పించాలి. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి.

రవీందర్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, యాలాల

సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ భూపాల్



తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు బోర్డును పరిశీలిస్తున్న భూపాల్

కొందుర్గు, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులను తప్పనిసరి ఏర్పాటు చేయాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డి.భూపాల్ సూచించారు. బుధవారం కొందుర్గు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కేసులకు సంబంధించి 18 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 2500 పరిష్కరించినట్లు తెలిపారు. కార్యాలయంలో సిటిజన్ చార్ట్, సమాచార హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పక్కాగా రికార్డులో నమోదు చేయాలని తహసీల్దార్ రమేష్‌కు సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

యాచారం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు.. పోలీసులకు సహకరించాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఏమి అడిగినా ఇవ్వొద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. బుధవారం పిల్లిపల్లిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వారితో ఆయన మాట్లాడుతూ మీకెలాంటి ఇబ్బంది వచ్చినా 100 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. తాగు నీరు అడిగి మంగళసూత్రాలు అపహరించే గ్యాంగ్ తిరుగుతోందని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత, పిల్లలను గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు సైదులు, ఎస్సైలు మధు, ప్రియాంక ఉన్నారు.

యువకుడిపై కత్తులతో దాడి

- విచారిస్తున్న పోలీసులు

బషీరాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడిని కొందరు అడ్డగించి కత్తులు, రాడ్లతో దాడిచేసిన సంఘటన బషీరాబాద్-తాండూరు రోడ్డులో గ్యాస్ గోదాం వద్ద మంగళవారం రాత్రిచోటు జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరులోని సాయిపూర్‌నకు చెందిన సయ్యద్ ఫజల్(25) మంగళవారం రాత్రి 10:30గంటలకు బైక్‌పై బషీరాబాద్ నుంచి తాండూరుకు బయల్దేరాడు. హెచ్‌పీ గ్యాస్ గోదాం వద్ద అతడిని గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించి కత్తులు, రాడ్లతో గాయపర్చారు. ఫజల్ బైక్‌తో పాటు గుంతలో పడిపోయాడు. ఫజల్‌కు ముఖం, నాలుక, శరీర భాగాలపై తీవ్ర గాయాలయ్యాయి. అతడు బషీరాబాద్‌లో ఉండే తన బంధువు అంజాద్‌కు ఫోన్ చేశాడు. అంజాద్ అక్కడికి చేరుకొకిన ఫజల్‌ను తాండూరు జిల్లా ఆసుపత్రికి చికిత్స తరలించాడు. దాడిపై ఫజల్ బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ నుమాన్ అలీ, సిబ్బందితో కలిసి బుధవారం విచారణ చేపట్టారు. దాడి చేసినట్టు అనుమానం ఉన్న నలుగురి పేర్లను ఫజల్ తెలిపినట్టు ఎస్ఐ చెప్పారు. అంజాద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి



చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న సబితారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన చేస్తున్నట్టు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు కొత్తగా ఏ గ్రామానికి రోడ్డు వేశారో చూపాలని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. రావిర్యాల చెరువు బ్యూటిఫికేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. బుధవారం చెరువు పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. రావిర్యాల-సర్దార్‌నగర్ వరకు రోడ్డు విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4కోట్లు విడుదల చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రద్దు చేసిందన్నారు. రావిర్యాల-సర్దార్‌నగర్ రోడ్డు మధ్యలో ఉన్న సూరంగుట్ట ఎల్లమ్మ ఆలయానికి ప్రతీ మంగళవారం వచ్చే భక్తులు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తుక్కుగూడ మున్సిపల్ అధికారులతో మాట్లాడి త్వరలో ఈ రోడ్డు పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు విస్తరణకు నిధులివ్వదని, మున్సిపల్ నిధులతోనైనా రోడ్డు వేయాలన్నారు. ఆలయ కమిటీ మున్సిపల్ అధికారులతో మాట్లాడాలని సూచించారు. అభివృద్ధి చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై నిందలు వేసేందుకే సరిపోతున్నారన్నారు. ఎన్నికల్లోనే రాజకీయాలు చేయాలని, అభివృద్ధి విషయంలో అంతా కలిసే పనిచేయాలని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి విమర్శించారు. కార్యక్రమంలో ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిగల్ల రత్నం, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, సుమన్, సామేల్ రాజు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి ఆచూకీ కోసం విస్తృత ప్రచారం

- సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న పోలీసులు
- సిలిండర్ పేలుడు ఘటనతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని స్థానికుల డిమాండ్



సిలిండర్ పేలిన ఘటనలో మృతిచెందిన యువకుడు

మేడ్చల్ టౌన్, ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మార్కెట్‌లో ఎల్పీజీ సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు ప్రచారం చేస్తున్నారు. మృతుడి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ, పారిశ్రామికవాడలో, పట్టణంలోని లేబర్ అడ్డాల వద్ద ఆరా తీస్తున్నారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిపై గోడ శిథిలాలు పడి చనిపోయిన ఘటన జరిగి మూడు రోజులైనా మృతుడెవరో తేల లేదు. మృత దేహాన్ని ముషీరాబాద్‌లోని గాంధీఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. కాగా చనిపోయిన వ్యక్తి వేరే రాష్ట్రం నుంచి వలసొచ్చినవాడై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆధారాల సేకరణకు సీసీ టీవీల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మృతుడు 25ఏళ్ల వయసుంటాడని భావిస్తున్నారు. ఫొటోచూసి గుర్తుపట్టిన వారు పోలీసులకు సమాచారమివ్వాలని మేడ్చల్ సీఐ సత్యనారాయణ కోరారు. కాగా మృతుడి ఆచూకీ గుర్తింపునకు అతడి ఫొటోను స్థానికులు సైతం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ చేస్తున్నారు.

బాధితులను ఆదుకోవాలి

ఘటనలో మృతుడి ఆచూకీ తెలుసుకోవడంతో పాటు పేలుడుతో ఆస్తినష్టం వాటిల్లిన వారికీ ప్రభుత్వం ఆర్థికసాయం అందజేయాలని స్థానికులు కోరుతున్నారు. దినేష్ అనే వ్యక్తి మొబైల్ దుకాణం ధ్వంసమైంది. తనకు రూ.8లక్షల నష్టం వాటిల్లిందని అతడు తెలిపాడు. మరో మొబైల్ దుకాణం సైతం ధ్వంసమైంది. అధికారులు ఇప్పటి వరకు నష్టంపై దర్యాప్తు చేయలేదని, బాధితుల వివరాలు నమోదు చేసుకోలేదని చెబుతున్నారు. కాగా ఈ ఘటనలో ధ్వంసమైన పాత ఇంటి యజమానులు శిథిలాల తొలగింపునకు మునిసిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ స్పందన కోరగా.. సిలిండర్ పేలిన ఘటనలో నష్టపోయిన వారు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే తాము ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామని తెలిపారు.

గ్రంథాలయాల అభివృద్ధికి పన్నులు తప్పనిసరి

వికారాబాద్, ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలను అభివృద్ధిపరిచేందుకు పంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయ పన్నులను తప్పక చెల్లించాలని అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ ఆదేశించారు. బుధవారం గ్రంథాలయ పన్ను వసూలు కమిటీతో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సమీక్ష నిర్వహించారు. గ్రంథాలయాలకు ఆదాయ వనరు పన్ను మాత్రమేనని, పన్నుల వసూలైతేనే సౌకర్యాల కల్పన సాధ్యం అన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు చెల్లించాల్సిన లైబ్రరీ సెస్సును చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

బీఎల్‌ఏల నియామకానికి శ్రద్ధ తీసుకోవాలి

వికారాబాద్ జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు ప్రతీ పార్టీ నుంచి బూత్‌స్థాయి అసిస్టెంట్ల నియామకానికి శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం తన చాంబరులో నిర్వహించిన సమావేశంలో పోలింగ్‌స్టేషన్ల హేతుబద్ధీకరణ, కొత్త పీఎస్‌ల ఏర్పాటు, భవనాల గుర్తింపుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. బీఎల్‌ఏల నియామకానికి పార్టీలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లాలో 284 పోలింగ్ కేంద్రాలున్నాయని, ప్రతీ కేంద్రానికి బూత్‌స్థాయి అసిస్టెంట్లను నియమించి వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. బీఎల్‌వోల, బీఎల్‌ఏలు సమన్వయంతో జాబితాలో మార్పులు, చేర్పులు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీటీ అనిత, ప్రతినిధులు పాల్గొన్నారు.

సదుపాయాలు ఎన్నేళ్లకు కల్పిస్తారు?

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఆందోళన



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

శామీర్‌పేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించి రెండేళ్లనా సదుపాయాలను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇంకా ఎన్నేళ్లకు కల్పిస్తారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అలియాబాద్ మునిసిపల్ పరిధి మురహరిపల్లిలో రెండేళ్ల క్రితం ప్రభుత్వం 2,346 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అపార్ట్‌మెంట్లుగా నిర్మించింది. రెండేళ్ల కింద లబ్ధిదారులకు కేటాయించింది. హైదరాబాద్ పరిధి ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు చెందిన 2,238 మందికి 2023 అక్టోబరులో ఫ్లాట్లను కేటాయించింది. 108 డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లను స్థానిక పేదలకు ఇచ్చేందుకు ఖాళీగా ఉంచింది. అయితే రెండేళ్లు గడుస్తున్నా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు నీరు, విద్యుత్, లిఫ్ట్ వంటి సౌకర్యాలను కల్పించలేదు. దీంతో లబ్ధిదారులు వాటిల్లో ఉండడం లేదు. వాడుకలో లేని ఫ్లాట్లు శిథిలం అవుతాయేమోనని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతాయేమోనని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం 50మంది లబ్ధిదారులు అపార్ట్‌మెంట్ల వద్ద ఆందోళన చేశారు. డిసెంబర్ నుంచి అధికారులను కలిసి విద్యుత్, నీరు, లిఫ్ట్ సౌకర్యాలను కల్పించాలని కోరినా పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్టర్, అధికారులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోకి తమను వెళ్లనీయడం లేదన్నారు. రెండేళ్లుగా ఫ్లాట్లు వృథాగా ఉన్నాయని, తాము ఇళ్ల కిరాయిలు కట్టుకుంటూ ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే ఫ్లాట్లను ప్రారంభించాలని కోరుతున్నారు.


దౌల్తాబాద్: నివాళులర్పిస్తున్న ఇంటర్ నోడల్ అధికారి శంకర్‌నాయక్


వికారాబాద్: నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్, జెడ్పీ ఉద్యోగులు


వికారాబాద్: నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి


ఘట్‌కేసర్ రూరల్: నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్, తదితరులు

మలిదశ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన సేవలను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు జయశంకర్‌కు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఆగస్టు 6


మూడుచింతలపల్లి: నివాళులర్పిస్తున్న కమిషనర్ పవన్‌కుమార్


కీసర రూరల్: దమ్మాయిగూడలో..


పరిగి: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


బొంరాస్‌పేట్: నివాళులు అర్పిస్తున్న టీపీవీ నాయకులు


తాండూరు: ఇందిరాచౌక్‌లో ఉద్యమకారుల నివాళి


దుద్యాల: జయశంకర్ జయంతిలో ఉపాధ్యాయులు


కొడంగల్: డిగ్రీ కళాశాలలో..


మేడ్చల్ టౌన్: మున్సిపల్ కార్యాలయంలో..



చౌడాపూర్: మరికల్ పాఠశాలలో..

నాలాలు మాయం

(ఐదో పేజీ తరువాయి)

రాంచెరువుల్లో చేరుతుంది. అలాగే చుట్టుపక్కన ఉన్న వ్యవసాయ బావుల్లో నీరు పుష్కలంగా లభ్యమవుతుంది. కానీ, రియల్ వ్యాపారులు ఇష్టారీతిన నాలాలు ధ్వంసం చేసి రోడ్లు, ప్లాట్లు చేయడంతో వర్షం నీరు దిగువకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో 2021లో స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు నాటి తహసీల్దార్.. ఇరిగేషన్, పోలీసు అధికారులతో కలిసి వెంచర్‌ను పరిశీలించారు. నాలాలకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌వోసీ లేదని జేసీబీ సహాయంతో నాలాలకు అడ్డంగా నిర్మించిన సీసీ రోడ్లను తొలగించి నాలాలను యథాస్థితికి పునరుద్ధరించారు. అనంతరం వెంచర్‌లో ఐదేళ్లపాటు ఎక్కడి పనులు అక్కడే నిలిచాయి. ఏమైందో తెలియదు ప్రస్తుతం మళ్లీ అదే రియల్‌వ్యాపార సంస్థ మళ్లీ ఆయా నాలాలకు అడ్డంగా సీసీరోడ్లు వేస్తూ, ప్లాట్ల నిర్మించారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ అధికారుల కన్నెత్తి చూడకపోవడం ఎలు అనుమానాలకు తీవిస్తోంది. జాతీయ రహదారి పక్కన భూమికి భారీగా డిమాండ్ ఉండటంతో గుట్టుచప్పుడు కాకుండా వెంచర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. నాలాల డైవర్షన్ కోసం ఎన్‌వోసీ తీసుకున్నారని చెబుతున్నా అధికారుల తీరు పొంతన లేకుండా ఉంది. ఒకవేళ నాలాల డైవర్షన్ తీసుకుంటే వెంచర్ స్వభావమే మారిపోతుంది. కానీ అక్కడ వెంచర్ పనులు యథావిధిగా సాగుతున్నాయి. నాడు నాలాలను పునరుద్ధరిస్తే, ప్రస్తుతం ఎలా పూడ్చుతారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, హెచ్‌ఎండీఏ అధికారులు పరిశీలించి నాలాలను కాపాడలని స్థానికులు కోరుతున్నారు.


నాలాలను కబ్జా చేసి నూతనంగా వేసిన రోడ్డు

నాలాల డైవర్షన్‌కు ఎన్‌వోసీ తీసుకున్నారు



గతంలో ఎన్‌వోసీ లేక పోవడంతో కబ్జా చేసిన నాలాలను యథావిధిగా పునరుద్ధరించాం. ప్రస్తుతం నాలాల డైవర్షన్ కోసం ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌వోసీ తీసుకున్నారు.

- పరమేశ్, ఇరిగేషన్ ఏఈ, ఘట్‌కేసర్

తల్లిపాలు బిడ్డకు అమృతం

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

పూడూరు/దుద్యాల/మర్పల్లి/మోమిన్‌పేట్/కులకచర్ల, ఆగస్టు 6, (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంట లోపే బిడ్డకు పాలు పట్టాలని సూచించారు. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని పేర్కొన్నారు.


పూడూరు: సోమన్‌గుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

కులకచర్ల, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగంతో కలిగే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్‌షిప్ లక్షణాలు, డయల్ 100 తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జి నర్సింహులు, జ్యోత్స్న, శోభారాణి, హెచ్‌ఎం జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఎస్సై రమేశ్‌కుమార్ స్థానిక కేజీబీవీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

గద్దర్‌కు ఘన నివాళి

చౌడాపూర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం అధికారులు, నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు వెంకటేశ్, అశోక్, మాసయ్య, ఎండీ.సలీం, గోపాల్, రాములు, మహేశ్, నసీర్, సంజీవ్, బుచ్చయ్య, పవన్‌రెడ్డి, ఖాజా, నర్సింహ, రాజు, జంగయ్య, చిన్నయ్య, మొగులయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.


చౌడాపూర్‌లో గద్దర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు, నాయకులు

సంక్షిప్తంగా..

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జగదీశ్

శామీర్‌పేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని అలియాబాద్ మున్సిపాలిటీ శ్రీరామ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పులి జగదీశ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం అలియాబాద్‌లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన జగదీశ్‌ఉ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో శ్రీరామ ఆటో యూనియన్ నాయకులు తాడెం యాదయ్య, వంగరి శ్రీనివాస్, తమటం శ్రీరాములు, కరుణాకర్, రాంరెడ్డి, శ్యామ్, మున్నా, రాజు పాల్గొన్నారు.

ఫుడ్ కోర్ట్ ప్రారంభం

పూడూరు, ఆగస్టు 6, (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్‌గోముల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పీవీ ఫుడ్ కోర్టును పరిగి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ భరత్‌కుమార్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలని సూచించారు. యాదగిరిగౌడ్, సుధాకర్‌గౌడ్, వెంకటయ్య, నవీన్‌కుమార్, నర్సింహులు, శ్రీనివాస్, సురేందర్, వెంకటేష్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

బొంరాస్‌పేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏర్పుమళ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు. ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పరిగి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ పరిగి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ అన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పరిగి మండల పరిధిలోని మిట్టకోడూరు, గోవిందాపూర్, రూప్‌ఖాన్‌పేట్ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు శ్యామ్, జంగయ్య, మల్లయ్య, ఆనంద్, మహేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగించుకోవాలి

కీసర/నవాబుపేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఖాతాదారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి, ఎస్‌బీఐ మేనేజర్ రవికుమార్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్‌లో భాగంగా బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై కళాకారులతో అవగాహన కల్పించారు. సైబర్ నేరాలతో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కో-ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, కళాశాల డైరెక్టర్ మధారి పాల్గొన్నారు. అలాగే నవాబుపేట మండలంలోని చించల్‌పేట్‌లో ఖాతాదారులకు కెనరా బ్యాంకు డీఎం శ్రీనాథ్‌రెడ్డి, మేనేజర్ పవన్‌కుమార్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పాండు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

జంతర్‌మంతర్‌కు తరలిన కాంగ్రెస్ నేతలు

తాండూరు/కులకచర్ల/పూడూరు/చౌడాపూర్/పరిగి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల ప్రక్రియను త్వరగా చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం దేశ రాజదాని ఢిల్లీలోని జనంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు జిల్లా నుంచి కాంగ్రెస్ నేతలు తరలివెళ్లారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ కులకచర్ల, చౌడాపూర్ మండలాల అధ్యక్షులు బీఎస్ ఆంజనేయులు, అశోక్‌కుమార్, పరిగి నుంచి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణప్రసాద్, పూడూరు నుంచి కాంగ్రెస్, బీసీ నేతలు ధర్నాలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే వరకు ఆందోళనలు చేపడతామని నినదించారు.


తాండూరు: అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌కు ధర్మారెడ్డి గుడ్‌బై

ఘట్‌కేసర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి మంగళవారం బీఆర్‌ఎస్ సభ్యత్వానికి, రైతు సంఘం మండల అధ్యక్షపదవికి రాజీనామా చేశారు. ఈమేరకు పార్టీ బాధ్యులకు రాజీనామా పంపించినట్లు తెలిపారు. టీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నట్లు పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో పార్టీని వీడుతున్నానని, ఇంతకాలం తనకు సహకరించిన నేతలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ పార్టీలో చేరకుండా సామాజిక కార్యకర్తగా కొనసాగుతానన్నారు.

అనారోగ్యంతో బీజేపీ మండలాధ్యక్షుడి కన్నుమూత

తాండూరు రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బీజేపీ తాండూరు మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న ప్రభుశంకర్ అనారోగ్యంతో కన్నుమూశారు. కొద్ది రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం పరిస్థితి విషమించి మృతిచెందాడు. బీజేపీ నేతలు ప్రభు శంకర్ మరణం పట్ల సంతాపం తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

దోమ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండాల్ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జగత్‌రెడ్డి రూ.20వేలను బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో దస్తయ్య, వెంకటయ్య, మొగులయ్య, దస్తప్ప, లక్ష్మయ్య, జన్నప్ప, కిష్టయ్య, వెంకటేశ్, పూర్ణయ్య, దస్తయ్య తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడు తిరుమలప్రసాద్‌కు సన్మానం


ఉపాధ్యాయుడు తిరుమలప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి

శామీర్‌పేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): దేవరయాంజాల్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ముక్తవరం తిరుమల ప్రసాద్ ఉద్యోగ విరమణ పొందారు. బుధవారం పాఠశాలలో హెచ్‌ఎం బాలేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీఏ జిల్లా సభ్యుడు జైపాల్‌రెడ్డి, రామాలయ మాజీ ధర్మకర్త నర్సింహారెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ వసంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్ట్

పరిగి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఛలో విద్యాశాఖ కమిషనరేట్ కార్యక్రమం ఉండగా, కార్మికులు నగరానికి వెళ్లకుండా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, యాదయ్య, సువర్ణ, రాములమ్మ, భాగ్యమ్మ, వంశి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణీ

దోమ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంఈవో వెంకట్ ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని కిష్టాపూర్, పలుగుతండా, ఐలాబాద్ తండా పాఠశాలల్లో టీచ్‌ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు లాల్యానాయక్, అనంతమయ్య, జలాలుద్దీన్, అక్రమ్, శేషారెడ్డి, రాములు, రెడ్యానాయక్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు పరామర్శ

బొంరాస్‌పేట్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం గ్రామంలో నిర్వహించిన దశ దినకర్మలో కాంగ్రెస్ నాయకులు నర్సింహులుగౌడ్, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, నర్సింహులు నాయుడు, మల్లికార్జున్, దేశ్యానాయక్ తదితరులు ఆమె చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

క్రైం కార్నర్

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడి మృతి

పరిగి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన పరిగిలో జరిగింది. పరిగి మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన ఎర్రవాపుల సాయిరెడ్డి(76) బుధవారం పరిగి పట్టణానికి వచ్చాడు. పని ముగించుకొని పరిగిలోని బహార్‌పేట్ చౌరస్తాలో ఆటోస్టాండ్ వద్దకు నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు పరిగి నుంచి షాద్‌నగర్‌కు వెళ్తున్న క్రమంలో డ్రైవర్ అజాగ్రత్తతో నడిపిస్తూ సాయిరెడ్డిని ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలైన సాయిరెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స తర్వాత మెరుగైన వైద్యం కోసం చేవెళ్లలోని పీఎంఆర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి భార్య సుశీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ మోహనకృష్ణ తెలిపారు.

డీసీఎం అదుపుతప్పి డ్రైవర్..

పూడూరు, ఆగస్టు 6, (ఆంధ్రజ్యోతి) : డీసీఎం అదుపుతప్పి డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన పూడూరు మండలంలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ పరిధిలోని ఆలంపల్లికి చెందిన ఎండీ హాజీ పాషా(24) డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం వికారాబాద్ నుంచి హైదరాబాద్‌లోని పండ్ల మార్కెట్‌కు వెళ్తున్నాడు. మండల పరిధిలోని ఎన్కెపల్లి సమీపంలోకి రాగానే టర్నింగ్ వద్ద ప్రమాదవశాత్తు డీసీఎం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మర్రిచెట్టును ఢీ కొట్టాడు. గాయాలపాలైన హాజీపాషాకు స్థానికంగా చూపించి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం


సుబ్బలక్ష్మి, ఇద్దరు పిల్లలు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో తల్లితోపాటు ఇద్దరు పిల్లలు అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ఎం బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్‌లోని లక్ష్మి వైన్స్ సమీపంలో బండి సుబ్బలక్ష్మి(34) భర్త రంగారావు, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. భర్త రంగారావు నిత్యం భార్య, పిల్లలతో గొడవ పడేవాడు. వేధింపులు తట్టుకోలేక బుధవారం ఉదయం సుబ్బలక్ష్మి తన ఇద్దరు ప్లిలలు వికాస్(12), తులసి(11)లతో కలిసి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయలకు వెళ్లింది. సాయంత్రం వరకు తిరిగి రాకపోడంతో సుబ్బలక్ష్మి సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కంకల్‌కు చెందిన వ్యక్తి..


సాయిలు(ఫైల్)

పూడూరు, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన ఘటన పూడూరు మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కంకల్‌కు చెందిన మంగలి సాయిలు రెండు రోజుల క్రితం పొలం వద్ద ఉన్న ఎద్దులను తీసుకువచ్చేందుకు వాగుదాటి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బుధవారం ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ గాంధీ నగర్‌లో మంగళవారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకొని బ్యాగ్ తనిఖీ చేశారు. అందులో 60 గ్రాముల గంజాయి లభ్యమైంది. ఘట్‌కేసర్‌లోని గాంధీనగర్‌కు చెందిన షేక్ షాహిద్(25) గంజాయి తాగడంతోపాటు ఎక్కువ ధరకు విక్రయించనున్నట్లు విచారణలో తెలింది. నిందితుడి వద్ద నుంచి గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉన్నాయా.. లేవా?

(ఐదో పేజీ తరువాయి)

ఉన్నాయనేది పౌర సరఫరాలశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేశారు. అయితే అప్పట్లో రికార్డుల్లో నమోదు చేసిన మేరకు దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయా, లేవా? అనేది క్షేత్ర స్థాయిలో అధికారులు తనిఖీలు చేయనున్నారు. డీలర్లు తమ వద్ద ఉన్న దొడ్డు బియ్యం నిల్వలు వారికి చూపాల్సి ఉంటుంది. రికార్డుల్లో నమోదు చేసిన ప్రకారం నిల్వలు ఉంటేనే నిర్ణీత పరిమాణానికి వేలం వేయడానికి వీలు ఉంటుంది. రికార్డుల్లో నమోదు చేసిన ప్రకారం నిల్వలు లేకుండా వేలానికి సిద్ధపడితే ఆ తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుందని భావించిన అధికారులు బియ్యం నిల్వలను పరిశీలించాలని నిర్ణయించారు. దుకాణాల వారీగా దొడ్డు బియ్యం నిల్వల వివరాలు తీసుకుని ఆ మేరకు నిల్వలు వాస్తవంగా ఉన్నాయా? లేదా ? అనేది పరిశీలించనున్నారు. దుకాణాల్లో దొడ్డు బియ్యం నిల్వలను ప్రత్యేకంగా నిల్వ ఉంచాలని సన్న బియ్యం సరఫరా చేయడానికి ముందే రేషన్ డీలర్లకు పౌర సరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

అభివృద్ధికి సహకరించాలి

దోమ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): దోమ గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. దోమ, ఉదన్‌రావుపల్లి గ్రామాల్లో పారిశుధ్య పనులు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్యమానాయక్ మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


కొడంగల్: భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్/పరిగి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్‌తో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు. అలాగే పరిగి మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య మునిసిపల్ పరిధిలోని ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, ఎస్సీ బాలుర వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలలో ఆహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య, వార్డెన్ శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దశరథం ఉన్నారు.